
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
సోమవారం 19 మే 2025 పేజీలు 8



# తప్పు చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టం

- సిట్ విచారణతో వారి గుండెల్లో గుబులు మొదలైంది
- వైసీపీ పాలనలో ప్రపంచం విస్తుపోయేలా మద్యం కుంభకోణం జరిగింది
- దొరికిపోయిన దొంగలే ఆరోపణలు చేస్తున్నారు
- మంత్రి కొల్లు రవీంద్ర

2





# మ్యూజియాలు

## మన నాగరికతకు దర్పణాలు

- విభిన్న సంస్కృతులను తరతరాలకు పరిచయం చేసే విజ్ఞాన భాండాగారాలు
- సంస్కృతి, చారిత్రక పరిరక్షణలో మ్యూజియాల పాత్ర విశిష్టమైనది
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ
- చారిత్రక ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా ట్రెక్కింగ్‌తో ఖిల్లాకు చేరుకున్న కలెక్టర్



ఎన్‌టీఆర్ జిల్లా/ఇబ్రహీంపట్నం, మే 18, మేజర్ న్యూస్ : సంస్కృతి, చారిత్రక సంపద పరిరక్షణలో మ్యూజియాల పాత్ర విశిష్టమైనదని.. ఇవి విభిన్న సంస్కృతులను తరతరాలకు పరిచయం చేసే విజ్ఞాన భాండాగారాలని, మ్యూజియాలు కేవలం జ్ఞాపకాల గదులు మాత్రమే కాదని.. అవి మన నాగరికతకు దర్పణాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. ఆర్కియాలజీ, రెవెన్యూ, పర్యాటకం, పట్టణ పరిపాలన తదితర శాఖల అధికారులు, మిగతా 2లో...

# నేడు జగ్గయ్యపేటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- నందిగామ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టరేట్‌లోనూ అర్జీలు సమర్పించేందుకు ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

2

# శ్రీకొండలమ్మకు విశేషపూజలు

పూజా కార్యక్రమాల్లో గుడివాడ జూనియర్ సివిల్ జడ్జ్ గాయత్రి
వేసవి దృష్ట్యా భక్తులకు చల్లని మజ్జిగ, తాగునీరు ఏర్పాట్లు చేసిన ఈఓ కొండలరావు
బందోబస్తు ఏర్పాట్లు చేసిన గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది

వివరాలు 8లో





శ్రీ తిరుపతమ్మ వారి కవాటు బంధనంలో...

# కనిపించని అధికారులు

వివరాలు 4లో...

(మొదటిపేజీ తరువాయి)

## నేడు జగ్గయ్యపేటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**నందిగామ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**కలెక్టరేట్‌లోనూ అర్జీలు సమర్పించేందుకు ఏర్పాట్లు**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**నందిగామ, మే 18, మేజర్ న్యూస్ :** ఈ నెల 19వ తేదీ సోమవారం నందిగామ డివిజన్‌లోని మండలాలకు చెందిన ప్రజల సౌకర్యార్థం జగ్గయ్యపేటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) జిల్లా స్థాయి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని నందిగామ డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని విజయవాడలోని జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాస్థాయిలో గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతోందని.. అయితే ఈసారి నందిగామ డివిజన్ ప్రజల సౌకర్యార్థం సమీపంలోనే ప్రత్యేకంగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, జగ్గయ్యపేట 'బి' కన్వెన్షన్ సెంటర్లో ఉదయం 10 గంటల నుండి అర్జీల స్వీకరణ ప్రారంభమవుతుందన్నారు. నందిగామ డివిజన్ తో పాటు మిగిలిన ప్రాంతాల ప్రజలు కూడా అర్జీలు సమర్పించవచ్చని.. విజయవాడలోని జిల్లా కలెక్టరేట్‌లో కూడా అర్జీలు సమర్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఎప్పటి మాదిరిగానే డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

## మినీ మహానాడు జయప్రదం చేయండి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజకవర్గ మినీ మహానాడు సభను జయప్రదం చేయాలని టీడీపీ అవనిగడ్డ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు పిలుపునిచ్చారు. ఈ నెల 19వ తేదీ సోమవారం సాయంత్రం మోపిదేవిలో జరిగే మినీ మహానాడు బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, సానుభూతిపరులు, టీడీపీ అనుబంధ విభాగాల ప్రతినిధులు, తెలుగు మహిళలు, తెలుగు రైతులు, తెలుగు తమ్ముళ్ళు, విద్యార్థి విభాగం నాయకులు ప్రతి ఒక్కరూ కదిలి వేలాదిగా తరలివచ్చి సభను జయప్రదం చేయాలని చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు.

## అబ్బురపరచిన జగన్మాతకు నృత్య కళార్చన



**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** సనాతన ధర్మ ప్రచారం, లలిత కళలకు ప్రోత్సాహం అందించేందుకు గానూ సకల కళలకు ఆరాధ్యదేవతయైన ఆది పరాశక్తి, జగన్మాత శ్రీ కనకదుర్గమ్మవారి సన్నిధిలో నూతన రాజగోపురం ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం 6.30 నుండి కూచిపూడి నృత్యప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. నగరానికి చెందిన కళాక్షేత్ర డాన్స్ ఇన్స్టిట్యూట్ నృత్య విద్యార్థులు భక్తి శ్రద్ధలతో శ్రీ కనకదుర్గ అమ్మవారికి నృత్య కళార్చన నిర్వహించారు.గీత, మౌనిక ఆధ్వర్యంలో నృత్య విద్యార్థులు తమ ప్రదర్శనలో భాగంగా పలు భక్తి కీర్తనలకు 10మంది లయబద్ధంగా నృత్య ప్రదర్శన చేశారు.ప్రదర్శన అనంతరం కళా బృందానికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించి,ప్రసాదములు అందజేయడమైనది.

## పవిత్ర హజ్ యాత్రకు హాజీలు

**మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పవిత్ర హజ్ యాత్రకు హాజీలు మక్కా బయలు దేరుతున్న సందర్భంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, పంజా సెంటర్, ముసాఫిర్ ఖానా నందు సమావేశం ఏర్పాటుచేసి వారికి పలు ముఖ్య సూచనలు చేసి, దుఆ చేసిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శులు ఎండి ఫతాఉల్లాహ్, షేక్ ఫైజాన్, టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, టిడిపి జిల్లా, నియోజకవర్గ నాయకులు మీర్జా ముజఫ్ఫర్ బేగ్, ఎండి రెజాఉల్లాహ్, అమానుల్లాహ్, కరీముల్లాహ్, అజీజ్, షేక్ సుభాని, అస్గర్ బాషా, అన్వర్, ఇమ్రాన్, ఫకృద్దీన్, తాజుద్దీన్, బడేషా, సుభాని, నజీబ్, అలీ, రియాజ్, జైనుద్దీన్, నాగూర్, బాబు, అబ్దుల్ మతీన్ , ఇమామ్లు, ముస్లిం మతపెద్దలు కలిసి హజ్ యాత్రకు బస్సులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సోదరులందరు పాల్గొన్నారు.

# తప్పు చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టం...

**సిట్ విచారణతో వారి గుండెల్లో గుబులు మొదలైంది.**

**వైసీపీ పాలనలో ప్రపంచం విస్తుపోయేలా మద్యం కుంభకోణం జరిగింది.**

**దొరికిపోయిన దొంగలే ఆరోపణలు చేస్తున్నారు.**

**మంత్రి కొల్లు రవీంద్ర**




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిత్యం తపించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం మీడియాతో మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి సమస్యలపై చర్చించి ఆ మేరకు రాష్ట్ర స్థాయి మహానాడులో తీర్మానాలు చేస్తామన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం, ప్రతిష్టను ప్రపంచానికి చాటి చెప్పడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో ఎక్కడా లేని విధంగా సంస్థాగతంగా నాయకత్వాన్ని ఎన్నుకునే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రుల నుండి మంత్రులు ఎమ్మెల్యేల వరకు అత్యధిక శాతం తెలుగుదేశం పార్టీ అనే ఫ్యాక్టరీ నుండి వచ్చిన వారేన న్నారు. గ్రామస్థాయి తీర్మానాలు లక్ష్యంగా ఈనెల 21న మచిలీపట్నం నియోజకవర్గ మహానాడు,23న జిల్లా మహానాడును నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో శిక్షణ తరగతులు ప్రారంభించామని, ప్రజలకు మేలు చేయడం సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ఈ శిక్షణా తరగతులు ఉంటాయన్నారు. ప్రజల కోసం తెలుగుదేశం ఏ స్థాయిలో పనిచేస్తుందో మొన్న ఓబులాపురం కేసులో గాలి జనార్దన్ రెడ్డి అరెస్టుతో స్పష్టమైనదన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో మద్యం కుంభకోణం జరిగిందని మంత్రి రవీంద్ర ఆరోపించారు. సహకరించిన అధికారులంతా జైలులో ఊచలు లెక్కబెడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాష్ట్రంలో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తోందని మంత్రి రవీంద్ర అన్నారు. మద్యం పాలసీలు అమలులో తప్పిదాలు జరిగాయంటూ పేదల బియ్యం బొక్కేసి బెల్ట్ షాపులు గురించి మాట్లాడుతున్న వారు, అవి ఎక్కడున్నాయో చూపించాలని సవాల్ విసిరారు. గత ఐదేళ్ళ ప్రభుత్వ మద్యం షాపులు పేరుతో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దోపిడీకి తెరలేపితే రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మద్యం కుంభకోణం పై సిట్ విచారణలో అక్రమాలన్నీ బయటపడుతున్నాయన్నారు. గతంలో డిస్టిలరీల నుండి నుండి కమిషన్లు దండుకున్నారన్నారు. గతంలో జాతీయ అంతర్జాతీయ మద్యం బ్రాండ్లను తరిమేసి తమకు కమిషన్లు ఇచ్చే కల్తీ బ్రాండ్లకు మాత్రమే రాష్ట్రంలో అనుమతించారన్నారు.

వాటిని మాత్రమే షాపుల్లో అందుబాటులో ఉంచారన్నారు. ఈ అక్రమాలన్నీ పరిశీలించిన తర్వాతే సిట్ అరెస్టులు చేసిందన్నారు. ఎక్సైజ్ పాలసీ, మైనింగ్ పాలసీలు, పక్కాగా తయారు చేసే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు ఇచ్చారన్నారు. సామాన్య కుటుంబాల నుండి వచ్చిన వ్యక్తులకు ఇంత పెద్ద బాధ్యతలు ఇవ్వడం చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉండి గజం రోడ్డు వేయని వ్యక్తి ఆరోపణలు చేయడానికి మాత్రం ముందుకు వస్తున్నారన్నారు. లేని పోని నిందలు వేసి మాట్లాడే ముందు ఆలోచించుకుని మాట్లాడాలని లేకుంటే బందరు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, చిన్నాపురం సర్పంచ్ కాగిత గోపాలరావు, అక్కు మహతి రాజా, పంచపర్వాల కాశీ విశ్వనాథం, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, లంకె శేషగిరిరావు, గనిపిశెట్టి గోపాల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మ్యూజియాలు మన నాగరికతకు దర్పణాలు





(మొదటిపేజీ తరువాయి)

అడ్వెంచర్, టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి కొండపల్లి కోటలోని మ్యూజియంను సందర్శించారు. కొండపల్లి బొమ్మల కళాకారుల వీధి నుంచి ఖిల్లాకు ట్రెక్కింగ్ చేశారు. కొండపల్లి ఖిల్లా ప్రాంత గొప్ప వారసత్వ పరిరక్షణపై నిబద్ధతను చాటిచెప్పే లక్ష్యంతో ఈ పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వేగంగా మారుతున్న సమాజాల్లో మ్యూజియాల భవిష్యత్తు అనే ఇతివృత్తంతో ఈ ఏడాది అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని.. ఆధునిక సమాజ అవసరాలకు అనుగుణంగా, చారిత్రక వారసత్వాన్ని కాపాడుతూ మ్యూజియాల అభివృద్ధి చెందుతున్న తీరుకు ఇది అద్దంపడుతుందని పేర్కొన్నారు. చారిత్రక ఔన్నత్యాన్ని కళ్ల ముందుంచే సజీవ తరగతిగదులైన మ్యూజియాలను ప్రజలు ముఖ్యంగా యువత, విద్యార్థులు సందర్శించాలని.. విజయవాడలోని బాపూ మ్యూజియం, కొండపల్లికోటలోని మ్యూజియం వంటివాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేగంగా మారుతున్న మన ప్రపంచంలో మనం ఎక్కడి నుండి వచ్చామో అర్థం చేసుకోవడానికి ఇవి సహాయపడతాయని, అదేవిధంగా మనం ఏ దిశగా వెళ్తున్నామనే దానిపై మార్గదర్శక జ్ఞానాన్ని అందిస్తాయన్నారు. వివిధ రాజవంశాల చారిత్రక ప్రయాణానికి చిహ్నాలుగా ఉన్న పురాతన కొండపల్లి కోటలో సంప్రదాయ కొండపల్లి బొమ్మల నుండి అరుదైన కళాఖండాలు, శాసనాల వరకు ఉన్నాయన్నారు. కొండపల్లి ఖిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పర్యాటక రంగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిం చేందుకు ప్రణాళిక ప్రకారం కృషి చేస్తున్నామన్నారు. సమాజంలో మ్యూజియాల విశిష్టతపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలి.. విద్యా సంస్థలు, పౌర సమాజం, ప్రజలు ఇలాంటి వారసత్వ కార్యక్రమాలకు మద్దతిచ్చి, భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, డీఎఫ్‌వో సతీష్, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన, ఏపీ అడ్వెంచర్ అసోసియేషన్, విజయవాడ ప్రెసిడెంట్ తరుణ్ కాకాని, ఏపీ టూరిజం అథారిటీ కన్సల్టెంట్ సాహితి, టూర్స్ అండ్ ట్రావెల్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.



# మృతి చెందిన ఆశా కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే





## గాయపడిన ఆశా కార్యకర్తలకు కూడా పరామర్శ

**పమిడిముక్కల మే 18 మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పమిడిముక్కల మండల పరిధిలోని వివిధ గ్రామాల ఆశా వర్కర్లు మరణించగా వారి కుటుంబాలను, అలాగే గాయపడిన ఆశా వర్కర్లను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరామర్శించారు. ఈ నెల 10వ తేదీన మండలంలోని మద్రివాడ, తాడంకి, గోపువానిపాలెం గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తలు మచిలీపట్నంలో జరిగే సమావేశానికి ఆటోలో వెళుతుండగా గూడూరు సమీపంలో కారు ఢీకొని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తాడంకి గ్రామానికి చెందిన ఊటుకూరు దుర్గ, గోపువానిపాలెం గ్రామానికి చెందిన తాడేపల్లి విజయలక్ష్మి సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఈ రెండు కుటుంబాలను ఎమ్మెల్యే కుమార్ రాజా పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. పార్టీ పరంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వపరంగా రావలసిన పరిహారం ఇప్పిస్తామని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. అలాగే ఇదే ప్రమాదంలో గాయపడిన తాడంకి గ్రామానికి చెందిన మాగంటి సుజాత, మద్రివాడ గ్రామానికి చెందిన గుండె నిర్మల జ్యోతి, గుండె మల్లేశ్వరి లు శస్త్ర చికిత్సలు చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని కూడా ఎమ్మెల్యే కుమార్ రాజా పరామర్శించారు. వారికి కూడా ప్రభుత్వ పరంగా ఆర్థిక సహకారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు, మైనేని ఇందిర, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఏఎంసీ చైర్మన్‌ను సత్కరించిన దళిత నేతలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎంపికైన కొల్లూరి వెంకటేశ్వర రావును స్థానిక దళిత నేతలు ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం కొల్లూరి వెంక టేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన దళిత నేతలు ఆయనను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కొల్లూరి మరిన్ని పదవుల అధిరోహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి వెంకటేశ్వరరావు మునిపల్లి చంద్రశేఖర్ బందెల ఏసోబు నలకుర్తి వెంకటేశ్వరరావు మునిపల్లి వెంకటేశ్వరరావు పల్లి సురేష్ కైతేపల్లి కోటేశ్వరరావు ఖైతయ్య పల్లి నాని బాబు మునిపల్లి సువర్ణ రాజు నలకుర్తి మనీ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## 22న హనుమాన్ జయంతి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఈనెల 22వ తేదీ గురువారం హనుమాన్ జయంతి ఉత్సవం భారీగా నిర్వహించేందుకు దివిసీమలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. 9వ వార్డులోని అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు విశేష అలంకరణలు నిర్వహించిన అనంతరం అన్నసంతర్పణ జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు ఆదివారం తెలిపారు. వంతెన సెంటర్లో గల శ్రీ సువర్చల సమేత ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానంలో జయంతి సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు 21వ తేదీ బుధవారం నిర్వహిస్తారని ఆరు గంటలకు శాంతి కళ్యాణం జరుగుతుందన్నారు. 27వ తేదీ మంగళవారం భారీ స్థాయిలో అన్నసంతర్పణ కాలేజీ గ్రౌండ్ లో జరుగుతుందని ఈ కార్యక్రమాలకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ అన్న ప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ కోరింది.

# నేటి తరాలకు చత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రను అందించటం ఆనందదాయకం



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** నేటి తరాలకు శివాజీ మహారాజ్ చరిత్రను అందించటం ఆనందదాయకం అని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. ఆదివారం కొత్త వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మండపంలో సంస్కార భారతి, హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో అధునాతన టెక్నాలజీతో చత్రపతి శివాజీ మహారాజ్ ప్రదర్శించిన నాటకం ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, హిందూ చైతన్య

## హిందూ చైతన్య వేదిక సామాజిక సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

## ఆకట్టుకున్న చత్రపతి శివాజీ మహారాజ్ అద్భుత నాటకం

వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిన్నం వెంగళరావు, తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షకులు చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహ నిర్మాణ సందర్భంగా పురస్కరించుకొనికోర్ కమిటీ ప్రతినిధులు ఈ అద్భుత నాటకాన్ని ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. నాటక ప్రదర్శనను గాయత్రి ఆశ్రమ వ్యవస్థాపకుడు, బ్రహ్మశ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి జండా ఊపి నాటక ప్రదర్శనాన్ని ప్రారంభించారు. సభికులు చిన్నారులు విద్యార్థులు, చత్రపతి శివాజీ అభిమానులు పలువురు పట్టణ ప్రముఖులు నాటకాన్ని వీక్షించారు. సుమారు 70 మంది కళాకారులు ప్రదర్శించే అద్భుతమైన నాటకం సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రముఖ రంగస్థలం కళాకారుడు బొబ్బెళ్లపాటి సాయి, చత్రపతి శివాజీ మహారాజ్ కాంస్య విగ్రహ కోర్ కమిటీ ప్రతినిధులు పబ్బతి నరేంద్ర, సంక భాస్కర్, నోముల రఘు, అల్లి రవిచంద్ పాల్గొన్నారు.







# ఎలక్ట్రికల్ అధికారులు, సిబ్బంది వల్ల ఇబ్బందిపడుతున్న భక్తులు

## క్యూ లైన్ లో ఉక్క పోతతో అల్లాడుతున్న భక్తులు చిన్నపిల్లలు

**పెనుగంచిప్రోలు, మే 18,మేజర్ న్యూస్ :** పెనుగంచిపోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి భక్తులకు ఈ ఇక్కట్లు ఏమిటి అని వాపోతున్నారు. ఉక్క పోతతో విలవిలలా డిపోతున్న చిన్నపిల్లలు, భక్తులు. నిద్రావస్థలో ఉన్న ఎలక్ట్రికల్ సిబ్బంది ఎక్కడ అని ప్రశ్నిస్తున్న భక్తులు. భక్తుల మనోభావాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్న ఎలక్ట్రికల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆలయ ఈవోని కోరుతున్న భక్తులు. మానవత్వంతో భక్తులకు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని చంటి పిల్లలతో ఉక్కపోసి అల్లాడుతున్నామని భక్తులు వాపోతున్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన సంబంధిత ఆలయ ఎలక్ట్రికల్స్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. మొదటినుంచి ఆలయ ఎలక్ట్రికల్ అధికారులు సిబ్బందిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు భక్తులు ప్రజలు.

# సైనికులకు మద్దతుగా కుమార్ రాజా ఆధ్వర్యంలో తిరంగా యాత్ర




**తోట్లవల్లూరు మే 18 మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసి మన దేశాన్ని కాపాడిన వీర సైనిక దళాలకు సంఘీభావంగా పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు మండలంలో ఆదివారం సాయంత్రం తిరంగా యాత్ర నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా నేతృత్వంలో మండల పరిధిలోని గరికపర్రు గ్రామంలో ఈ కార్యక్రమం జరిగింది. జాతీయ జెండాలు చేతబూని భారత సైన్యానికి మద్దతుగా నినాదాలు చేస్తూ ఈ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# లంక బాబును పరామర్శించిన గౌతం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వైసిపి కార్యకర్త అన్నపురెడ్డి లంక బాబును వైసీపీ అభిమాని గౌతమ్ ఆదివారం పరామర్శించారు. ఇటీవల లంక బాబు రోడ్డు ప్రమాదంలో గాయపడి విజయవాడ హాస్పటల్లో చికిత్స అనంతరం అవనిగడ్డ లోని అతని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న లంక బాబును గౌతమ్ పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అతని వెంట మాజీ నీటి సంఘాల అధ్యక్షుడు వారే బసవరావు పద్యాల జగదీష్ అద్దంకి శేషు సింహాద్రి రాఘవరావు లతోపాటు పలువురు పాల్గొన్నారు.



## సత్ప్రవర్తన కలిగి ఉండాలి

### చెడు నడత కలిగిన వారికి రూరల్ సీఐ చవాన్ కౌన్సిలింగ్



**కంచికచర్ల మే 18 మేజర్ న్యూస్ :** స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో చెడు నడత కలిగి, వివిధ కేసులలో ఎదుటివారిపై ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్న వారందరికీ ఆదివారం రూలర్ సీఐ చవాన్ ఆదివారం కౌన్సిలింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తన కలిగి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఈ క్రమంలో వారందరూ ఇకపై ఎటువంటి వివాదాలకు పోకుండా మంచిగా ఉంటామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కంచికచర్ల, మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు తావు లేదని అటువంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బి. రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చైతన్య కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నందిగామ, మే 18, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రైతుపేటలో గల చైతన్య కళాశాలలో ఆదివారం 1997 - 1999 బ్యాచ్ చైతన్య కళాశాల ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య కళాశాల చైర్మన్ దంపతులు అమరనేని రమేష్ జ్యోతి వారిని పూర్వ విద్యార్థులు అందరూ కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనం





గా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరు తమ కాలేజీ రోజులలో జరిగిన మధుర స్మృతులను గుర్తుకు తెచ్చుకొని సందడి చేశారు. పూర్వ విద్యార్థులు తాము ఏ ప్రాంతాలలో నివసిస్తున్నారు, ఏ ఉద్యోగం చేస్తున్నారు, ఎలా ఉంటున్నారు, కుటుంబం లో పిల్లలు ఏ క్లాస్ చదువుతు న్నారు తదితర విషయాల గురించి ఒకరినొకరు తమ అనుభవాలను తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ తాటి రామకృష్ణ, క్లర్క్ రామకృష్ణ, పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవం

**రెడ్డిగూడెం, మే 18, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని నాగులూరు గ్రామంలో ఉన్న అంకమ్మ తల్లి విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలను సోమవారం ఉదయం నుండి గణపతి పూజతో పూజా కార్యక్రమాలు. ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 20వతేది,21వ తేది, ఉదయం ఉదయం 8.10 నిమిషాలకు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనీ అమ్మవారి అనుగ్రహం నకు పాత్రులు కవలసిందిగా వారు కోరారు.

# శ్రీ తిరుపతమ్మ వారి కవాటు బంధనంలో కనిపించని అధికారులు



### అమ్మవారి ఆలయంలో అధికారుల నిర్లక్ష్యం బట్టబయలు

**పెనుగంచిప్రోలు, మే 18 మేజర్ న్యూస్ :** పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ప్రతి రోజు ఉదయం 04:30 శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కైంకర్యాలు మొదలై, రాత్రి 8:30 నిమిషాల వరకు భక్తులకు దర్శనం అందించి అనంతరం కవాటు బంధానం చేస్తారు,ఉదయం కవాటు బంధానం తొలగించి రాత్రి మళ్లీ కవాటు బంధానం వేసే టైంలో ఆలయ అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమం జరుగుతుంది, కానీ కవాటు బంధానం చేసే టైములో అధికారులు కనిపించకపోవడం, అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి దీనిపై దృష్టి పెట్టి ఇలాంటి సంఘటనలు మళ్ళీ జరగకుండా చూడాలని భక్తులు కోరుకుంటున్నారు. పైగా ఈ ఆలయానికి ఈవో,ఏ ఈ ఓ లు కొందరు సూపర్డెంట్లు మరికొందరు, ఇంకా అనేక పేర్లతో వీరు పిలిపించుకుంటూ దేవాలయం వైపు చూడని అధికారులు, సిబ్బంది. లక్షలాది రూపాయలు అమ్మవారి జీతాలు తీసుకుంటూ కనీసం శుక్రవారం, ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుండి ఎక్కువ సంఖ్యలో భక్తులు కానీ అలంకారప్రాయంగా ఆలయంలో కూర్చొని కాలం ఎల్ల తీస్తారు కానీ,ఆలయం వైపు చూడని కొంతమంది ఉద్యోగులు వీరిపై దేవాదాయ ధర్మాదాయ శాఖ వెంటనే చర్యలు చేపట్టాలని భక్తుల కోరుతున్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర




పామర్రు మే 18 మేజర్ న్యూస్ : నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో సైనికులకు మద్దతుగా ఈ ర్యాలీని నిర్వహించారు. మేము సైతం భారతదేశ సైన్యానికి అండగా నిలుస్తామంటూ నినాదాలు చేశారు.

బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ముదునూరు శివకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, పార్టీ సీనియర్ నాయకుడు రమేష్, పమిడిముక్కల మండల అధ్యక్షులు మట్టా మోహన్, ఉరిమి శ్రీకాంత్, బడే కేశవరావు, డి.రాకేష్ బాబు, ముదునూరు కమల కుమారి, హనుమాన్, పొట్లూరి పూర్ణచంద్రరావు, కైలాసం తదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల పంపిణి

**పమిడిముక్కల మే 18 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మామిళ్ళపల్లి శివారు గంగ్రపువాని గూడెంలో చిగురుపాటి కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆదివారం బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లింగమనేని బాబురావు, చాట్ల రమేష్, ఎమ్మెల్యే కుమార్ రాజా సోదరుడు వర్ల చైతన్య, చిగురుపాటి కృష్ణారావు తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులను అందించారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** 19 వ తేది సోమవారం ఉదయం విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఏఈ సత్యనారాయణ కోరారు. అవనిగడ్డ కోడూరు రోడ్‌లో గల పాత సబ్ స్టేషన్ పరిధిలోని 11 కె.వి దక్షిణ చిరువోలు లంక ఫీడర్ విద్యుత్ లైన్ల పై వాలిన చెట్టు కొమ్మలను ట్రిమ్ చేయడం కొరకు మండల పరిధిలోని రామకోటిపురం రామచంద్రపురం దక్షిణ చిరువోలు లంక గ్రామాల పరిధిలోని వ్యవసాయం మోటార్లకు, రామచంద్రపురం, సర్థాకోడు,మాచవరం లోని కొంత భాగం, మేడి లంక, అయ్యవారిపాలెం, ఒడుగు వారి పాలెం, దక్షిణ చిరువోలు లంక గ్రామాల్లోని గృహ అవసరాలకు ఉదయం ఏడు గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ ఏఈ సత్యం నారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆటలు - మేధోవికాసంపై విద్యార్థులకు అవగాహన




**పెదపారుపూడి మే 18 మేజర్ న్యూస్:** వేసవి శిక్షణా తరగతులలో భాగంగా ఆదివారం పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటలు - మేథోవికాసం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు యంవియస్ లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక ప్రభావం చదువుపై ప్రభావం చూపుతుంది అని, శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థులలో అభ్యసనా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని, తద్వారా విద్యార్థులు ఉన్నతమైన విద్యాప్రమాణాలు సాధించగలరని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఆటలు ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు. అనంతం విద్యార్థులచే క్యారమ్స్, చెస్, వైకుంఠపాళి వంటి ఆటలను ఆడించారు. అలాగే యలమర్రు శాఖగ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు భాగంగా పిల్లలకు కథలు, సామెతలు, పొడుపు కథలు నేర్పించినట్లు గ్రంథాలయ అధికారిణిజే విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నియంత్రణలో భాగంగా "స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో"







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను నివారించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఎన్.టి.ఆర్ జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి శనివారం రాత్రి/ ఆదివారం తెల్లవారుజాము సమయంలో (2 నుండి 05 గంటల వ్యవధిలో) మాచవరం మహానాడు రోడ్డులో, సత్యానారాయణ పురం శారదా కళాశాల సమీపంలో, భవానిపురం గొల్లపూడి హైవే సమీపంలలో, తిరువూరు హైవే సమీపంలో, జి.కొండూరు హైవే సమీపంలలో స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమాన్ని నిర్వ హించారు. రాత్రి సమయాలలో ప్రధాన రహదారుల గుండా ప్రయాణించు వాహన డ్రైవర్లు నిద్రలేకుండా ఎక్కువ దూరాలకు ప్రయాణించడం వలన తెల్లవారు జామున అనగా 2 నుండి 5 గంటల ప్రాంతాలలో నిద్రలోకి జారుకోవడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాల వలన ఎందరో ప్రాణాలను కోల్పోతున్నారు, ఎన్నో కుటుంబాలు ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో స్టాప్, వాష్, రిఫ్రెష్ అండ్ గో కార్యక్రమం వలన చాల వరకు రాత్రి సమయాలలో రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చు.

# ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం





**నగరంలో పెంచిన ముమ్మర గస్తీ, అనుమానిత వ్యక్తుల, నెంబర్ లేని వాహనాల గుర్తింపు, అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఏర్పాటు**



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజలకు భద్రత, మేము ఉన్నామన్న భరోసా కల్పిస్తూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసి ఎక్కడా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టడి చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి రోజూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలను, పోలీసు వాహనాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహనాల తనిఖీలు, లాడ్జులు, హోటల్లు,, నిర్జన ప్రదేశాలలో తనిఖీలు నిర్వహిస్తూ అణువణువూ క్షుణ్ణంగా సోదాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి/ ఆదివారం రాత్రి సమయంలో ఎన్.టి.ఆర్.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలోని ముఖ్య ప్రదేశాలలో పోలీసు అధికారుల పర్యవేక్షణలో ఆయా పోలీసు స్టేషన్ల ఎస్.హెచ్.ఓ.లు వారి వారి సిబ్బందితో కలిసి రాత్రి గస్తీ నిర్వహించారు. ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందిస్తూ, మేము ఉన్నామన్న భరోసా కలిగి ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవనం సాగించాలనే ముఖ్య ఉద్దేశంతో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజూ ముమ్మర గస్తీ నిర్వహిస్తూ అసాంఘిక కార్యకలపాలపై అడ్డుకట్ట వేసేవిధంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా నెంబర్ లేని వాహనాలు, మద్యం, గంజాయి, ఇతర మత్తుపదార్ధాల అక్రమ రవాణా పై పటిష్టమైన నిఘా ఏర్పాటులో బాగంగా ముఖ్య ప్రదేశాలలో లా & ఆర్డర్ అధికారులు, సిబ్బంది ముమ్మరంగా వాహన తనిఖీలను నిర్వహించారు.




# మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగండి

**రౌడీషీటర్లకు, సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్**







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు పోలీసు కమిషనరేట్ పరిదిలోని ఆదివారం అన్నీ పోలీసు స్టేషన్ల పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిదిలోని రౌడీషీటర్ లకు, లా & ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్ లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు వివిధ సమయాలలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా గంజాయి, ఇతర మత్తు పదార్ధాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# అమ్మసేవలో తరించిన భక్తజనం







**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** పవిత్ర ఇంద్రకీలాద్రి క్షేత్రంలో ఆది దంపతుల సన్నిధిలో వివిధ ఆర్జిత సేవల్లో భక్తులు విస్తృతంగా పాల్గొన్నారు. వివాహాల సీజన్, వేసవి రద్దీ వలన భక్తులందరికి శ్రీ దుర్గామల్లేశ్వరుల దర్శనం సులభతరంగా పూర్తి అవ్వాలనే ధ్యేయంతో దేవాలయ సిబ్బంది క్యూ లైన్ల క్రమబద్దీకరణ, రద్దీ నియంత్రణ చర్యలు చేపట్టారు.దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ ఆదివారం ఉదయం 9 గంటలనుండి ద్విచక్ర వాహనం పై దుర్గా స్నాన ఘాట్, కేశ ఖండనశాల, టోల్ గేట్, కనకదుర్గానగర్ ప్రాంతాల్లో తనతో దేవస్థానం సిబ్బంది ఎవరూ వెంట లేకుండా పరిశీలించారు.అన్ని ప్రాంతాల్లో భక్తులతో మాట్లాడి, భక్తుల ఫీడ్ బాక్ తీసుకుని, ఆయనే స్వయంగా నోట్ చేసుకున్నారు.ఘాట్ రోడ్ టోల్ గేట్ ఎంట్రన్స్ వద్ద దేవస్థానంకి వచ్చే వాహనాలు ఆగటం వలన, సిటీ లోకి వెళ్లే వాహనాలు ఆగిపోతున్నాయని గమనించి, బ్యారికేడ్లు గోపురం వైపు జరిపి సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా సెక్యూరిటీ సిబ్బంది జాగ్రత్త వహించాలని ఆదేశించారు.దుర్గాఘాట్ ప్రాంతంలో హాకర్లు అధిక ధరలు వసూలు చేస్తున్నారనే అంశం మీద పరిశీలన చేసేందుకు దుకాణదారుల వద్ద భక్తునిలా బేరం చేశారు.దుర్గాఘాట్ లో మహిళలు దుస్తులు మార్చుకునే చోట అసౌకర్యంగా ఉందని, ఇటీవల ప్రారంభించిన మినరల్ వాటర్ ప్లాంట్ చుట్టు ప్రక్కల అపరిశుభ్రం గా ఉందని గమనించారు.కనకదుర్గానగర్ వైపు భక్తుల రద్దీ ఉండటం, వాహనాల సంఖ్య పెరగటంతో ఇరుకు అయిందని గమనించారు.ప్రసాదం కౌంటర్ లు, టోల్ ఫ్రీ కౌంటర్, టికెట్ అమ్మకాల కౌంటర్ పరిశీలన చేశారు.దేవస్థానం లో ఒకే అంబులెన్సు ఉండటం అది కూడా మహా మండపం క్రింద పార్కింగ్ చేసి ఉండటం తో, ఘాట్ రోడ్ వైపు వచ్చే భక్తులకు ఉపయోగపడేలా ఇంకో అంబులెన్సు ఏర్పాటు, దేవస్థానం ప్రథమ చికిత్స కేంద్రం లోకి ఒక డాక్టర్, నర్సు కేటాయింపు గురించి జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శ ను కోరారు. రాష్ట్ర రాజధానిలో గల పురాతన, ప్రాముఖ్య దేవాలయ వారసత్వాన్ని కొనసాగిస్తూ, భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు గానూ స్వయంగా అన్ని పరిశీలిస్తూ, వివరాలు నమోదు చేసుకుని సిబ్బంది కి ఆదేశాలు ఇస్తున్నానని, ఆధ్యాత్మిక కేంద్రమైన ఈ దేవాలయం, భక్తుల రద్దీ, భక్తుల ఇబ్బందులు తెలుసుకుని, అవగాహన కలిగి సమస్యల పరిష్కారం కి ప్రయత్నం చేయడానికే క్షేత్రస్థాయిలో గమనిస్తున్నానని కార్యనిర్వహణాధికారి వి.కె.శీనానాయక్ పేర్కొన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించినందున అన్ని విషయాలు గమనిస్తున్నానని, భక్తుల సంతృప్తి స్థాయి పెంచడానికి ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. దేవదాయ మంత్రి, కార్యదర్శి,కమిషనర్ వార్లు ఇక్కడ సమస్యలు పై అవగాహన కలిగిఉన్నారని,




ఇప్పటికే క్యూ ఆర్ కోడ్ స్కాన్, ఐ వి ఎస్ ఆర్ కాల్స్ ద్వారా సమాచారం తెప్పించుకుంటున్నందున, అన్ని విధాలుగా భక్తుల సంతృప్తస్థాయి పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# ఉత్సాహంగా తిరంగా యాత్ర

**సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులకు మద్దతుగా నినదించిన చాట్రాయి**

**సైనికా సలాం అంటూ సాగిన తిరంగ యాత్ర**

**భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నం**

**రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**

**విజయవాడ, మే18, మేజర్ న్యూస్ :** దేశ సరిహద్దులో త్రివిధ దళాల సైనికులు చేస్తున్న పోరాటం, త్యాగాల వల్లే భారత భూభాగంలో మనందరం ఆనందంగా జీవిస్తున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.ఆపరేషన్ సిందూరుకు మద్దతుగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన తిరంగా ర్యాలీలో మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు నూజివీడు నియోజక వర్గం లోని చాట్రాయి ఎన్టీఆర్ సెంటర్ వికాస్ స్కూల్ దగ్గర నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర నిర్వహించిన తిరంగ యాత్రలో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా భారీగా ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రమూకల దాడిలో అసువులు బాసిన భారత పౌరులకు, ఆంధ్రప్రదేశ్ కు చెందినఅమరవీరుడు మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి ప్రార్థించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి, భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. పాకిస్థాన్ ఉగ్రమూకలపీచమణచడానికి సరిహద్దుల్లో పోరాటం








సాగిస్తున్న సైనికులకు తామంతా వెన్నంటిఉంటామని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేసారు.ఎంతో ధైర్యంతో భారతదేశం ముందడుగు వేసి భారతీయత చాటి ప్రజలే భారతీయత %-% ప్రజలే దేశమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగెత్తి చాటాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నమని, భారతీయతకు ఇదొక నిదర్శనమన్నారు.మన స్త్రీల నుదుటి సింధూరాన్ని చెరిపివేస్తే ఆ దుష్టముష్కరులపై ఏ రకమైన ప్రతీకారం తీర్చుకుంటామో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసి చూపించారన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ధీరత్వాన్ని మంత్రి పార్థసారథి కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆపరేషన్ సింధూర్ ఉగ్రస్థావరాలపై దాడి జరిపి భారతదేశ ప్రతిష్టను నిలబెట్టారున్నారు. తీవ్రవాదులు భారత్ పై దండెత్తితే ఆపరేషన్ సింధూర్ ద్వారా సమాధానం చెప్పిన ప్రధాన మోదీకి, ఆయనకు సహకరించిన జవాన్ లకు సెల్యూట్ అని చెప్పారు. నేడుమనం చేస్తున్న ప్రతి కార్యక్రమంసరిహద్దుల్లో ఉండి పోరాడుతున్న సైనికుల ఆత్మస్థైర్యానికి, ధైర్యానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులు తామంతా వెన్నంటే ఉంటామని స్పష్టం చేశారు. ఏపీకి చెందిన పింగళి వెంకయ్యరూపొందించిన మువ్వన్నెల జెండా నీడలో.ముందుకు వెళ్తూ భారతమాత ఆశీస్సులతో సైనికులతో కలిసి నడవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.జాతీయ జెండాను చూడగానే ప్రతిఒక్కరిలో దేశభక్తి, ఉద్వేగంఉప్పొంగుతా యని అందుకే మువ్వన్నెల జెండాను పట్టుకొని తిరంగా ర్యాలీ ద్వారాతామంతా భారతీయులమనే నినాదాన్ని ప్రతిధ్వనించేలా నినదించాలని పిలుపు నిచ్చారు. 2014 అనంతరం భారతసైనికుల మీద దాడులు చేసినట్లయితే ఊరుకునే పరిస్థితి లేదని సర్జికల్ స్ట్రిక్,ఆపరేషన్ సింధూర్, త్రివిధ దళాలరూపంలో పొరుగుదేశానికి ప్రధాని మోదీ గట్టి సంకేతాన్ని, సందేశాన్నిచ్చారని తెలిపారు. పెహల్గాంలో అమాయకులైనపౌరులని భార్యా పిల్లల ముందేఉగ్రవాదులు హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా తిరంగా ర్యాలీకి తమసంఘీభావం తెలిపేందుకు వచ్చిన ప్రజలకు పేరుపేరున మంత్రి ధన్యవాదాలు తెలిపారు.ఈ తిరంగ యాత్రలో తహసిల్దార్ ఈశ్వర్ ఎంపిడిఓ విజయలక్ష్మి,ఎంఈఓ బ్రహ్మాచారి, ఏపిఎం వెంకటేశ్వరరావు, మందపాటి మందపాటి బస్వా రెడ్డి, మోరంపూడి శ్రీనివాసరావు మందలపు జగదీష్, బొట్టు లక్ష్మణరావు, బిజెపి నాయకులు రాజ ,అధిక సంఖ్యలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎకానమీ సృష్టికి చిరునామాగా తెలుగుజాతి





**ఎన్ని జన్మలెత్తినా తెలుగుజాతిలోనే పుట్టాలని కోరుకుంటా**

**భవిష్యత్‌లో అమరావతి, హైదరాబాద్ సిటీలు మొదటి, రెండవ స్థానంలో ఉంటాయి**

**తెలుగు వన్ అధినేత కంఠంనేని రవిశంకర్ పట్టుదల, కృషి అందరికీ ఆదర్శం**

**400 ఛానళ్లతో తిరుగులేని శక్తిగా తెలుగు వన్**

**సోషల్ మీడియా వేదికగా ఆడబిడ్డల వ్యక్తిత్వ హననం..దీనిపై నియంత్రణ అవసరం.**

**తెలుగు వన్ డిజిటల్ మీడియా రజతోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**విజయవాడ, మే18, మేజర్ న్యూస్ :** ఎకానమీ సృష్టికి చిరునామాగా తెలుగుజాతి ఉంటుందని, నాలెడ్జ్ ఎకానమీ, ఆంట్రప్రెన్యూర్‌లో తెలుగుప్రజలు ముందుండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. ఎన్ని జన్మలైనా తాను తెలుగుజాతిలోనే పుట్టి సేవ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. హైదరాబాద్‌లో కంఠంనేని రవిశంకర్‌కు చెందిన తెలుగువన్ డిజిటల్ మీడియా వజ్రోత్సవంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రసంగించారు.

**రవిశంకర్ పట్టుదల ఆదర్శం**

తెలుగువన్ డిజిటల్ మీడియా ప్రయాణం 2000 సంవత్సరంలో ప్రారంభమై నేడు 400 ఛానల్స్‌తో ప్రతి దేశంలో ఉంది. రవిశంకర్ మంచి కృషి, పట్టుదలతో ఉన్నారు. నేను విజన్ రూపొందిస్తే దానికి సమానంగా ఆయన కూడా ఛానల్ అభివృద్ధిలో విజన్ రూపొందించుకుని ముందుకెళ్తున్నారు. ఒకప్పుడు ఆకాశవాణి తప్ప ఏమీ ఉండేవి కాదు. తర్వాత వార్తా పత్రికలు వచ్చాయి. తర్వాత సమాజంలోకి ఎలక్ట్రానిక్ మీడియా వచ్చింది. 2003లో అలిపిరిలో నాపై మావోయిస్టులు దాడి చేశారు. అప్పుడు ఒక్క జెమినీ మాత్రమే ఉంది..కానీ ఇప్పుడు అనేకం ఉన్నాయి. రవిశంకర్ లాంటి వ్యక్తులు అనేక ఛానల్స్ తీసుకొచ్చారు. ప్రస్తుతం ఇంట్లోనే కూర్చుని ఛానల్ పెట్టుకునే ఆదాయాన్ని కూడా పొందే అవకాశం వచ్చింది. న్యూస్ పేపర్‌కు సర్క్యులేషన్, శాటిలైట్ ఛానల్‌కు టీఆర్పీ, యూట్యూబ్ ఛానల్‌కు వ్యూస్, సబ్‌స్క్రైబ్స్ ఉంటాయి. తెలుగు వన్ ఛానల్ ఇప్పటి వరకు 55 బిలియన్ వ్యూస్, 120 మిలియన్ల సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు. 16 లక్షల వీడియోలను, 15 వందలకు పైగా సినిమాలు ఉన్నాయి. తిరుగులేని శక్తిగా తెలుగువన్ తయారైంది. కంఠంనేని రవిశంకర్ అమరావతి రాజధానిపైనా సినిమా కూడా తీశారు. నాడు భయపెట్టే పరిస్థితులు ఉన్నా వెనక్కి తగ్గకుండా న్యాయం, ధర్మం అమరావతికి అన్యాయం జరిగిందని చెప్పి సినిమా తీశారు. సెన్సార్ పేరుతో విడుదల కానివ్వకుండా చేస్తే యూట్యూబ్‌లో వదిలారు. 2000 మంది పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేయించారు. ఆయన సేవా కార్యక్రమాల పట్ల అభినందనలు తెలుపుతున్నాను. తెలుగు వన్ స్ఫూర్తి పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలుపుతున్నాను.

**ఈనాడు చొరవతో ఎన్టీఆర్ 30 రోజుల్లోనే మళ్లీ సీఎం**

నేను అరెస్టైన సమయంలో హైదరాబాద్‌లో మీరు పోరాడిన విధానం నా జీవితంలో మర్చిపోలేను. మనం మంచిపని చేస్తే ప్రజలు మర్చిపోతారు అని అంటుంటారు..కానీ ఏ విధంగా ప్రజలు స్పందిస్తారనేది అరెస్టు సమయంలో చూశాను. ఆగస్టు సంక్షోభం వచ్చినప్పుడు ఎన్టీఆర్‌కు మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్నా సీఎం పదవి నుంచి దించేశారు. ఆ సమయంలో ఈనాడు దినపత్రిక చూపిన చొరవతో 30 రోజుల్లోనే తిరిగి ఎన్టీఆర్ మళ్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. పేదరికాన్ని నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. పీ4 ద్వారా అత్యున్నత స్థాయిలో ఉన్నవారు కింద స్థాయిలో ఉన్నవారిని దత్తత తీసుకుంటే మనతో సమానంగా పైకి వస్తారు. ఎన్టీఆర్ కూడా సాధారణ కుటుంబంలో పుట్టి అచెంచలమైన ఆత్మవిశ్వాసంతో పైకొచ్చారు. మళ్లీ ఎన్టీఆర్ లాంటి వ్యక్తులు రారు..ఆయనతో పోల్చుకోవాలంటే మళ్లీ ఆయనే జన్మించాలి.

**అగ్రభాగాన తెలుగువారే ఉంటారు**



1995–96లో తెలుగు ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ మాత్రమే ఉండేవి. మన తెలుగువారి భవిష్యత్ మారే పరిస్థితి రావాలంటే ఐటీని అందిపుచ్చుకోవాలని నిర్ణయించుకున్నాను. ఐటీని ప్రమోట్ చేయాలనే హైటెక్ సిటీ నిర్మించా. మన వారికి పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించాం. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా ఇండియన్స్ ఉంటారు, అందులో అగ్రభాగాన తెలుగువారు ఉన్నారు. హైటెక్ సిటీ నిర్మిస్తుంటే అందరూ నవ్వారు..కానీ తర్వాత దాని ఫలాలు అందుతున్నాయి. ప్రస్తుత సమయంలో కష్టపడాల్సిన అవసరం లేదు...స్మార్ట్‌గా చేయాలి. నాలెడ్జ్ ఎకానమీలో హిస్టారికల్ సమాచారం ఉంది. ఏ రంగం తీసుకున్నా ఇప్పుడు ఏఐ వచ్చింది. రియల్ టైంలో డేటా సేకరించే అవకాశం వచ్చింది. నాడు హైటెక్ సిటీ, ఐటీ గురించి మాట్లాడాను...ఇప్పుడు ఏఐతో క్వాంటమ్ వ్యాలీ అని చెప్తున్నాను. 2047 నాటికి ప్రపంచలో ఇండియన్స్ ముందుంటే అందులో తెలుగువారు అగ్రభాగాన ఉండాలనేది నా నా ఆశయం..ఇది సాధ్యమవుతుంది. భారతీయులతో పోటీ పడేవారు ప్రపంచంలో ఎక్కడా లేరు.

**అమరావతి నిర్మించే అదృష్టం దక్కింది**

క్రియేట్ ఎకానమీలో రెండు సిటీలు రూపొందిస్తున్నారు..ఒకటి ముంబై, రెండోది అమరావతి. అమరావతి క్రియేట్ ఎకానమీకి చిరునామాగా ఉంటుంది. అత్యంత నివాసయోగ్యమైన సిటీగా హైదరాబాద్ అవతరించింది. 1995 నుంచి 2000 వరకు బ్లూ ప్రింట్ రెడీ చేసి ఔటర్ రింగ్ రోడ్, ఎయిర్ పోర్టు, జీనోమ్ వ్యాలీ, గచ్చిబౌలి స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేశాం. మీ అందరి ఆశీర్వాదాలతో నాకు మరో అవకాశం దక్కింది. హైదరాబాద్‌ను అప్పట్లో అభివృద్ధి చేసే అవకాశం కల్పించారు. ఇప్పుడు మరోనగరం అమరావతిని తెలుగుజాతికి అందించే అదృష్టం దక్కింది. భవిష్యత్తులో అమరావతి, హైదరాబాద్ మొదటి, రెండవ స్థానాల్లో ఉంటాయి.

**వ్యక్తిత్వ హననంతో సమాజానికి హాని**

ఏది చేయాలన్నా విశ్వసనీయత అవసరం. ఎన్జీవో, మీడియాకు విశ్వసనీయత ఉండాలి. స్వాతంత్ర్యోద్యమ సమయంలో పత్రికలు, జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారు. కానీ ఇప్పుడు పోటీ ప్రపంచంలో విలువలు పడిపోతున్నాయి. సోషల్ మీడియాతో ఎంత లాభం ఉందో..అంతనష్టం ఉంది. సోషల్ మీడియాను వేదికగా తీసుకుని వ్యక్తిత్వ హననం, తప్పుడు సమాచారానికి పాల్పడుతున్నారు. దీనిపై నియంత్రణ అవసరం. ఇళ్లలో ఉండే ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని హననం చేస్తే సమాజానికి హాని కలుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిష్పక్షపాత మీడియాను ప్రోత్సహించే అంశంపై ఆలోచిస్తాయి. దుర్మార్గపు ఆలోచన చేసే వారిని నియంత్రించాల్సి ఉంది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రేస్‌లో వడ్లమూడి రాంబాబు

**మెజారిటీ పీపుల్ మద్దతుతో ఛైర్మన్‌గా ఏకగ్రీవమే...**

**సుదీర్ఘ రాజకీయ అనుభవమే ఆయనకు అన్ని వర్గాల ప్రజల మద్దతు...**

**జగ్గయ్యపేట మే 18 మేజర్ న్యూస్:** వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రేసులో వత్సవాయి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వడ్లమూడి రాంబాబు పేరు దాదాపుగా ఏకగ్రీవం అయినట్లుగా ప్రచారం బాగా జరుగుతుంది. ఎందుకంటే స్థానిక శాసనసభ్యులు శ్రీరాం తాతయ్యకు అనుచరుడుగా నియోజకవర్గంలో మంచి పేరున్న వ్యక్తిగా గుర్తింపు ఉన్నది. ఆయన తండ్రి రైతు కుటుంబం నుండి రావడం ఆయన కూడా వ్యవసాయం మీదనే ఆధారపడి జీవించడం వలన ఆయనకు వ్యవసాయం మీద మంచి పట్టు ఉండడంతో ఆయనకు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పదవి ఇస్తే రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా రైతులకు మంచి జరుగుతుందనే ఆశాభావంతో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు ఆయన ఎన్నికను అంగీకరిస్తున్నారని తెలుస్తుంది. అంతేకాక వత్సవాయి గ్రామ సొసైటీ అధ్యక్షుడిగా ఉపాధ్యక్షుడిగా అలాగే గ్రామ సర్పంచ్ గా ఉప సర్పంచ్ గా నియోజకవర్గం లో సర్పంచుల సంఘ



అధ్యక్షుడుగా మండల పార్టీ అధ్యక్షుడిగా ఇలా అనేక హోదాలలో పనిచేసిన అనుభవం ఆయనకు ఛైర్మన్ పదవికి కలిసివచ్చే అవకాశం ఉందని చెప్పవచ్చు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించి నిరంతరం పార్టీ కోసం శ్రమించిన వ్యక్తిగా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసేవకుడిగా నియోజకవర్గంలో ఆయనకు మంచి గుర్తింపు కలదు. గత ప్రభుత్వం హయాంలో పనిచేసిన శాసనసభ్యులు సామినేని ఉదయభాను వడ్లమూడి రాంబాబుకి తన పార్టీలో చేరితే అనేక అవకాశాలు కల్పిస్తానని ప్రలోభాలకు గురిచేసినప్పటికీ నమ్మిన సిద్ధాంతంతో పార్టీ శ్రేయస్సు కోసం తలవంచకుండా శ్రీరాం రాజగోపాల్ అనుచరుడుగానే పనిచేయడం జరిగింది. ఈ విధంగా రాజకీయంగా సుదీర్ఘ అనుభవం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ కు ముఖ్య అనుచరుడుగా రైతు బంధువుగా పేరుపొందిన వడ్లమూడి రాంబాబుకు ఛైర్మన్ పదవి ఇస్తే మంచి జరుగుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఎలా ఉండగా జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పదవి గతంలో ఎస్సీ మహిళకు రిజర్వుడు అయిన విషయం అందరికి తెలిసిందే. కానీ పట్టు విడవని విక్రమార్కుల్లా కొఠారి ప్రసాద్ తన రాజకీయ ప్రమేయంతో ఓసి గా మార్పటంలో ఎంతో కృషి చేయడం జరిగిందని కనుక్కునే ఆయనకు కూడా ఛైర్మన్ పీఠం దక్కే అవకాశం లేకపోలేదు. దీని ప్రభావం త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కచ్చితంగా ప్రభావం చూపే ప్రమాదం ఉంది అని రాజకీయ విశ్లేషకులు వాదన.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న సామినేని

**జగ్గయ్యపేట మే 18 మేజర్ న్యూస్:** జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆదివారం జగ్గయ్యపేట, విజయవాడలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**జగ్గయ్యపేట :** పెనుగంచిప్రోలులోని తంబరేణి కల్యాణ మండపంలో జగ్గయ్యపేట మండలం గండ్రాయికి చెందిన నాయకులు పల్లెబోయిన యలమందరావు కుమారుడు శ్రీకాంత్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు

వేదాద్రిలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థాన ఆవరణలో వేదాద్రి గ్రామ నాయకులు అనంగి శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు

**విజయవాడ :** సెంట్రల్ నియోజకవర్గం 36వ డివిజను శారద కాలేజీ సెంటరులో జనసేన నాయకులు రుద్రశేఖర్ ఆధ్వర్యంలో జెండా దిమ్మె ఆవిష్కరణ, మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు

36వ డివిజను జనసేన పార్టీ అధ్యక్షులు యాంపాటి ప్రభుజీ ఆధ్వర్యంలో కందుకూరు కల్యాణమండపంలో నిర్వహించిన క్రియాశీల సభ్యత్వ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. జనసైనికులకు కిట్స్, డిప్యూటీ సీయం పవన్ కల్యాన్ సందేశ పత్రాలను పంపిణీ చేశారు. నల్లూరి కల్యాణ మండపంలో చింతల నాగేశ్వరరావు కుమారుడు వరప్రసాద్ కుమార్తె ఓణీల వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కానూరులోని అన్నే కల్యాణ మండపంలో విజయవాడకు చెందిన పోతిన నరేష్ కుమార్తెల నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరయ్యారు.

# శ్రీకొండలమ్మను దర్శించుకున్న వేలమంది భక్తులు









## గుడివాడ జూనియర్ సివిల్ జడ్జ్ గాయత్రి శ్రీకొండలమ్మకు విశేషపూజలు

## వేసవి దృష్ట్యా భక్తులకు చల్లని మజ్జిగ, తాగునీరు ఏర్పాట్లు చేసిన ఈఓ కొండలరావు

## బందోబస్తు ఏర్పాట్లు చేసిన గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఆదివారం సంధర్భంగా శ్రీ అమ్మవారిని సుమారు 20,000 పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధికస్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానంకు విచ్చేసిన భక్తులకు చల్లని మజ్జిగ, చల్లని త్రాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ సత్యనారాయణ, వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారు. గుడివాడ జూనియర్ సివిల్ జడ్జ్ పి. గాయత్రీ విచ్చేసి శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకొని మ్రొక్కుబడులు తీర్చుకొన్నారు. వారిని దేవస్థానం సిబ్బంది, అర్చక స్వాములు స్వాగతం పలికి అమ్మవారి కి విశేషమైన పూజలు చేయించి శాలువాతో సత్కరించి వారికి శ్రీ అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదములను అందజేసినారని ఆలయ కార్యనిర్వహ ణాధికారి ఆకుల కొండలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు.



## శిథిల వంతెనకు మరమ్మతులు చేయించిన గ్రామ సర్వీస్ ట్రస్ట్

**పమిడిముక్కల మే 18 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండల పరిధిలోని పెనుమెత్స గ్రామంలో శిథిలావస్థకు చేరిన వంతెనకు గ్రామంలోని సర్వీస్ ట్రస్ట్ సభ్యులు మరమ్మతులు చేయించారు. గ్రామంలోని మొవ్వ పోవు రహదారిలో గల పెద్ద కాలువ మీద వంతెన శిథిలమై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో పొలాలకు వెళ్లే రైతులు, కౌలుదారులు వంతెనకు మరమ్మతులు చేయించమని కోరగా గ్రామ సర్వీస్ ట్రస్ట్ సభ్యులు మరమ్మతులు చేయించారు. సుమారు 36వేల రూపాయల వ్యయంతో మరమ్మతులు చేయించగా గ్రామ సర్వీస్ ట్రస్ట్ సభ్యులకు రైతులు, కౌలుదారులు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# సర్వేంద్రియానం నయనం ప్రధానం

## టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్



**మచిలీపట్నం మేజర్ న్యూస్:** సర్వేంద్రియానం నయనం ప్రధానం అని టిడిపి సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు.శంకర గ్రూప్ ఆఫ్ఇన్సిస్టిట్యూషన్స్ రీసెర్చ్ సెంటర్ వారిచే స్థానిక 44 వ డివిజన్ రుస్తుంబాదా బాలికోన్నత పాఠశాలలో రీసెర్చ్ సెంటర్ టెక్నీషియన్ ఎస్.సంధ్యారాణి ఆధ్వర్యంలో 44 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మంచాల రాంబాబు పర్యవేక్షణలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరంలో మందులు, కళ్ళజోళ్ళు పంపిణీ చేసారు.టిడిపి సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ పేదలకు ఉచిత కంటి వైద్యం కంటి వెలుగు చూపు సమస్యలు, ప్రత్యేక కంటి (రెటీనా) పరీక్షలు,ఆపరేషన్ అయినవారికి తక్కువ ఖర్చుతో ఆపరేషన్లు చేయుటకంటికి సంబంధించిన పరీక్షలు ఉచితంగా శంకర గ్రూప్ ఆఫ్ ఇన్సిస్టిట్యూషన్స్ రీసెర్చ్ సెంటర్ వారు క్యాంపు నిర్వహణ అభినందనీయమ న్నారు.మున్సిపల్ మాజీ చైర్మన్, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, పల్లపాటి సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు,పి. వి. ఫణి కుమార్, టి. రాంబాబు, మురళీకృష్ణ, లక్ష్మణరావు, సిహేచ్ రమేష్, వి. రామినాయుడు పాల్గొన్నారు.



## మంత్రి కొల్లురవీంద్రను వారి నివాస గృహంలో కలిసిన జనసేన ఇంచార్జ్ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా నియమితులైన మచిలీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ఛార్జ్ బండి రామకృష్ణ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ,పొత్తు ధర్మానికి కట్టుబడి,తన వెంట నడిచి,తన విజయానికి కృషి చేసి అత్యధిక మెజార్టీ రావడానికి బండి రామకృష్ణ కృషి జనసేన పార్టీ శ్రేణుల సహకారం మరువలేనిదని,అన్నారు.కృష్ణాజిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గారైతులకు సేవ చేసే చక్కటి అవకాశాన్ని కూటమి ప్రభుత్వం బండి రామకృష్ణకు కల్పించడం,హర్షించదగ్గవిషయమని అన్నారు.రామకృష్ణ ఆ పదవికి వన్నెతెస్తారని వారు అభిలాషించి తమ సహకారంతో పాటు ప్రభుత్వ పరంగా కావలసిన సహకారాన్ని అందిస్తామని రైతు సంక్షేమం కొరకు పాటుపడాలని కోరారురామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు రైతు యొక్క సాధక బాధలు తెలుసునని తాను రైతు బిడ్డనే అని వ్యవసాయంపై పూర్తి అవగాహన కలదని మీ సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పల్లపాటి సుబ్రహ్మణ్యం, మరకాని వాసు, గడ్డంరాజు,కొలపల్లి గణేశ్ పాల్గొన్నారు.

# గుడివాడ, పెనమలూరు ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసిన బండి రామకృష్ణ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా వెనుగండ్ల రాము బోడే ప్రసాద్‌లను, మర్యాదపూర్వకంగా కలిసిన బండి రామకృష్ణ అనంతరం ఇరువురు శాసన సభ్యులతో కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కొద్దిసేపు బండి రామకృష్ణ ముచ్చటించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కన్వీనర్‌గా బండి రామకృష్ణ తనదైన శైలిలో కృషిచేసి కూటమి నాయకుల విజయానికి రామకృష్ణ చేసిన కృషిని ఇరువురి ఎమ్మెల్యేలు కొనియాడుతూ సమర్థుడికి రైతులకు సేవ చేసే అవకాశం కలగడం పట్ల వారు హర్షం వ్యక్తం చేసి రామకృష్ణ కు అభినందనలు తెలిపిన బోడె ప్రసాద్, వెనిగండ్లరాము తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని రైతు సంక్షేమం కొరకు కృషి చేయాలని వారు కోరారు. రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేసి కూటమి ప్రభుత్వానికి వన్నె తెచ్చేలా రైతులకు సేవలందించేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు గుడివాడ నియోజవర్గ జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, ముప్పారాజా, తాతేపూడి గణేశ్, వేమూరి త్రినాధ్, గడ్డం రాజు, కొండ మేస్త్రి, కోటి, మైఖేల్, కోన ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
**ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999